# వార్తా పత్రికల ప్రచురణకర్తలు...
# న్యూస్ వెబ్‌సైట్ నిర్వాహకులకు శుభవార్త!

“మరో న్యూస్ ఏజెన్సీనా! ఇప్పుడున్నవే ఎవరికీ పూర్తిగా ఉపయోగపడ్డంలేదనుకుంటే ఇంకో కొత్తదా?” అనే సందేహం... ప్రశ్న సగటు తెలుగు పత్రిక ప్రచురణకర్తకు కలగడం సహజమే. ఎందుకంటే కష్టనష్టాలను భరించి పత్రికను ఏదో ఒకలా ప్రచురించాలనుకునే వారు ప్రస్తుతం ఉన్న వార్తా సంస్థలతో దాదాపు విసిగిపోయారనే చెప్పాలి. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కరువై... ఆర్థికంగా కుదేలై... అప్పులు చేసైనా మార్కెట్లోకి పత్రికను తీసుకురావాలన్న ప్రచురణకర్తల ఆసక్తిని అణచివేచేలా కాకుండా వారిని మరింత ప్రోత్సహించే లక్ష్యంతో ‘న్యూస్‌టైమ్’ ఆవిర్భవించిందని చెప్పడానికి గర్వపడుతున్నాం.

“కేవలం ధనార్జనే లక్ష్యంగా ఉద్భవించిన ఏ సంస్థా మనుగడ సాగించలేదు” అన్న మహాత్మా గాంధీ సూక్తిని నూటికి నూరుపాళ్లు ఆచరిస్తూ అవతరించిన ‘న్యూస్‌టైమ్’ సేవా భావంతో చిన్న, మధ్యతరహా పత్రికల ప్రచురణకర్తలకు చేదోడువాదోడుగా ఉండాలని నిర్ణయించుకుంది. శరవేగంగా మారుతున్న, విస్తరిస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అవసరాల నేపథ్యంలో ‘న్యూస్‌టైమ్’ వార్తా సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తన కార్యకలాపాలను నిరంతరాయంగా కొనసాగించడానికి అవసరమైన సొంత నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుంది. సవాళ్లను అధిగమించి చందాదారులకు అత్యుత్తమ సేవలు అందించే లక్ష్యంతో ‘న్యూస్‌టైమ్’ ముందుకు సాగనుందని సగర్వంగా ప్రకటిస్తున్నాం. ఇతర ఏజెన్సీల కంటే భిన్నంగా, వేగంగా పనిచేయగల సామర్థ్యాన్ని అందిపుచ్చుకుని అన్ని వర్గాలకు చేరువయ్యేలా ఆకర్షణీయమైన ‘ప్రమోషనల్ ఆఫర్లను’ ‘న్యూస్‌టైమ్’ అందిస్తోంది. ఇందులో భాగంగా వినియోగ చార్జీలను సరళతరం చేసింది.

వినియోగ చార్జీలను తగ్గించామని చెప్పడం కంటే కూడా, అసలు పూర్తి ఉచితంగా సేవలు అందిస్తున్నామని చెప్పడం మేలేమో... ఎందుకంటే, చందాదారుల నుంచి వసూలుచేస్తున్నది నామమాత్రమే కాదు... రోజులో వారు ‘టీ’ తాగడానికి చేసిన ఖర్చుకంటే తక్కువే. ఆ మాత్రం కూడా వసూలుచేయకుండా పత్రికల ఎదుగుదలకు తోడ్పడాలన్నది ‘న్యూస్‌టైమ్’ ఆశయమే అయినప్పటికీ, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడానికి ‘ఉచితం’ అనుచితంగా మారుతుందని భావించి, నామమాత్రపు రుసుమును వసూలుచేయడం జరుగుతోందన్న విషయం విజ్ఞులైన వినియోగదారులకు తెలియందేమీ కాదు.

మీరు చెల్లించింది ఎంతన్నది కాదు ఇక్కడ ముఖ్యం. ‘న్యూస్‌టైమ్’ నిర్వహణలో మీరు కూడా భాగస్వాములు అవుతున్నారని భావించండి... మీ సూచనలు, సలహాలతో మరింత మెరుగైన సేవలు పొందవచ్చని గమనించండి. ‘ఏదో ఇస్తున్నారు... డబ్బులు కడుతున్నాం” అని కాకుండా సేవా లోపంపై చిత్తశుద్ధితో ప్రశ్నించండి. విజ్ఞులైన మీకు ఇక్కడ ఒక్క విషయం ప్రస్తావించాలి... ‘న్యూస్‌టైమ్’లో నెలకు 15 వేల రూపాయలు చెల్లించి సేవలు పొందుతున్న వినియోగదారున్ని ఏ విధంగా చూస్తామో... నామమాత్రపు, కనీసచార్జీలను చెల్లించి చందాదారులైన వారినీ అదే విధంగా చూస్తామన్నది గమనించాలి.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ వార్తా పత్రికల ప్రచురణకర్తలు, న్యూస్ వెబ్‌సైట్ నిర్వాహకుల అవసరాలు తీర్చడానికి అనువైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు వారికి అనేక రకాల విలువ ఆధారిత సేవలను పూర్తి ఉచితంగా అందించడానికి చర్యలు తీసుకున్నాం. రాష్ట్రంలో ఇదే తరహాలో సేవలందిస్తున్న వార్తా సంస్థలకు పూర్తి భిన్నంగా, లాభాపేక్షకు దూరంగా సకాలంలో వార్తలను సరఫరా చేయడానికి తొలి ప్రాధాన్యతనిచ్చే ‘న్యూస్‌టైమ్’ మార్కెట్‌లో తన వాటాను గణనీయంగా పెంచుకోవడానికి సన్నాహాలు చేస్తోందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం.

ఒక్కమాటలో చెప్పాలంటే... ‘న్యూస్‌టైమ్’ కనెక్షన్ మీ పత్రికకు ఉంటే పెద్ద పత్రికతో సమానంగా న్యూస్ నెట్‌వర్క్ మీకు సైతం సొంతంగా ఉన్నట్టే. మా సర్వీస్ 24 గంటల పాటు పనిచేస్తుంది కాబట్టి మీ

పత్రిక డెడ్‌లైన్‌తో మాకు ఏమాత్రం సంబంధమే లేదు. ఎప్పటి వార్తలను అప్పుడు మీకు అందుబాటులో ఉంచడం ప్రధాన కర్తవ్యంగా, నైతిక బాధ్యతగా 'న్యూస్‌టైమ్' యంత్రాంగం పనిచేస్తుందని హామీ ఇస్తోంది.

'న్యూస్‌టైమ్' విడుదల చేసే ప్రతి వార్తకు కచ్చితంగా ఫొటో ఉంటుంది. పత్రిక అందంగా, ఆకర్షణీయంగా కనిపించడంలో ఫొటోల పాత్ర గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. వార్తల్లో ఫొటోల అవసరం ఎలాంటిదన్నది ఇటీవల డి.ఎ.వి.పి. ప్రత్యేకించి గుర్తుచేసింది కూడా. సాధారణంగా 4 పేజీల డమ్మీ సైజు న్యూస్ పేపర్ రోజుకు 40 నుంచి 60 చిన్నా, పెద్దా వార్తలను వినియోగిస్తుంటే అందులో ఫొటోలు కనీసం నాలుగైదు కూడా వినియోగించని పరిస్థితి చాలా పత్రికల్లో కనిపిస్తుంటుంది. ఆ లోటును భర్తీ చేయడానికన్నట్టు వాడే ప్రతి వార్తకూ దానికి సంబంధించిన ఫొటోను అవసరాన్ని బట్టి వాడుకునేలా 'న్యూస్‌టైమ్' ఏర్పాటుచేస్తోంది. వినియోగదారుల సంతృప్తే స్ఫూర్తిగా 'న్యూస్‌టైమ్' అనేక విలువ ఆధారిత సేవలు కూడా అందిస్తోంది.

**ఆర్.ఎన్.ఐ., డి.ఎ.వి.పి., డి.ఐ.పి.ఆర్. అప్‌డేట్‌ల గురించి అప్రమత్తం చేయడం:-** మనలో చాలా మందికి వీటిలో జరిగే తాజా నిర్ణయాలు, విధాన మార్పులు, చేర్పుల గురించి సకాలంలో తెలియదు. తీరా మనకు తెలిసే సమయానికి పుణ్యకాలం కాస్త (గడువు) పూర్తవుతుంది. ఏటా ఆర్.ఎన్.ఐ.కి సమర్పించాల్సిన వార్షిక నివేదికల గురించి ఎంత మంది పట్టించుకుంటున్నారో తెలియదు... ఆ నివేదిక ఆర్.ఎన్.ఐ.లో సమర్పించినట్లు ధ్రువీకరణ కాపీ లేకపోతే తదనంతరం ఆర్.ఎన్.ఐ.లోనే కాదు, డి.ఎ.వి.పి.లో కూడా ఎలాంటి పనీ జరగదని చాలా మందికి తెలియదు... అందుకే నిత్యం బిజీగా ఉండి... ఇలాంటి కీలకమైన అంశాల గురించి పెద్దగా పట్టించుకోని వారిని 'న్యూస్‌టైమ్' ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తుంటుంది. సభ్యులు కోరితే వార్షిక నివేదికలను ఆర్.ఎన్.ఐ.లో సమర్పించే బాధ్యతను కూడా నిర్వర్తిస్తుంది. ఇలాంటి మరెన్నో విలువ ఆధారిత సేవల కోసం... సభ్యత్వం పొందడానికి మమ్మల్ని ఈ కింది మెయిల్ ఐడి ద్వారా లేదా 09989745556 నంబరు ద్వారా విధి నిర్వహణలో ఉండే మా ప్రతినిధిని సంప్రదించగలరు.

email : editor@newstime.in & newstimedaily@gmail.com
website : www.newstime.in

ధన్యవాదాలతో...

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
న్యూస్‌టైమ్ ఏజెన్సీ
ఆంధ్రప్రదేశ్.